ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కృత్రిమ మేధ అందించే విస్తృతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని, పరిణామాలను అంచనా వేస్తూ హాని నివారణకు ప్రయత్నించాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చెప్పారు.

2. నౌకా వాణిజ్యం, నావికులపై జరుగుతున్న దాడుల కట్టడికి దేశాలు కలిసి పని చేయాలని ఐక్యరాజ్య సమితి 81వ సమావేశంలో జైశంకర్ పిలుపునిచ్చారు.

3. హెచ్ వన్ బి వీసా పిటిషన్ లపై లక్ష డాలర్ల రుసుము వసూలు చేయాలన్న అమెరికా దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం చట్టవిరుద్దమైందంటూ 22 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ వ్యతిరేకించారు.

4. జపాన్ ఏషియన్ గేమ్స్ లో భారత్ తాజాగా కబడ్డీలో స్వర్ణ పతకం, షూటింగ్ విభాగంలో రజత పతకాన్ని సాధించింది.

**JAISHANKAR AI MARITIME**

కృత్రిమ మేధ ఏఐ అందించే విస్తృతమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలని, వాడకం వల్ల కలిగే పరిణామాలను అంచనా వేస్తూ నూతన సాంకేతికత వల్ల తలెత్తే హానిని తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చెప్పారు. **AI IN THE CONTEXT OF INTERNATIONAL PEACE AND SECURITY, WITH AN EMPHASIS ON MARITIME SECURITY** పేరిట ఏర్పాటైన కార్యక్రమానికి గ్రీస్ విదేశాంగ మంత్రి జార్జ్ జెరా పెట్రిటిస్ తో సహా

అధ్యక్షత వహించారు. ఏఐ సాంకేతికత నౌకా వాణిజ్యం భద్రత భారత్ అంత్యంత ముఖ్యమైన అంశాలని, వీటిని ఆర్థిక ప్రగతి, సామాజిక సంక్షేమానికి వినియోగించే దిశగా దేశాలు పారదర్శకంగా పని చేయాలని, పరస్పర విశ్వాస చర్యలను చేపట్టాలని చెప్పారు.

**NSD**

**JAI SHANKAR ADDRESS:**

సభ్య దేశాల మధ్య సహకారం పెంపు, అభివృద్ధి లక్ష్యాల విస్తరణ, శాంతి స్థాపన లక్ష్యాలుగా ఐక్యరాజ్య సమితి 81వ ఉన్నతస్థాయి సమావేశాలు న్యూయార్క్ నగరంలో జరుగుతున్నాయి. 193 సభ్య దేశాల రాష్ట్రపతులు, ప్రధానమంత్రులు, ఉన్నతస్థాయి ప్రతినిధులు పాల్గొంటున్న ఐరాస సర్వప్రతినిధి సభ సమావేశాల్లో కీలకమైన అంతర్జాతీయ సమస్యలు, అంశాలను చర్చిస్తున్నారు. మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ "రీస్టోరింగ్ ట్రస్ట్, మేనేజింగ్ ట్రాన్స్ఫర్మేషన్, ఎ యునైటెడ్ నేషన్ దట్ డెలివర్స్ ఫర్ ఆల్ " అనే ఇతివృత్తంతో ఈరోజు జరగబోయే ఉన్నతస్థాయి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు.

**NSD**

**MEA SEAFARERS**

గల్ఫ్ రెడ్ సీ బ్లాక్ సీల్లో తిరుగాడే నౌక వాణిజ్య ఓడలపై, నావికులపై ఇటీవల కాలంలో వరుస దాడులు జరుగుతుండడం పట్ల విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జయశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలు చెదురుమదురు స్థాయి నుంచి నిత్యకృత్యాలుగా మారాయని న్యూయార్క్ లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ 81వ సమావేశాలు, గ్రూప్ ఆఫ్ ఫ్రెండ్స్ ఆన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ షిప్పింగ్ అండ్ సీఫేరర్స్ ప్రారంభ సదస్సులో చెప్పారు. దేశాలకు సంబంధం లేకుండా నావికులపై జరుగుతున్న దాడుల్లో ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు దేశాలు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.

**బైట్ ... జైశంకర్**

నౌకవాణిద్య భద్రతను పెంపొందించేందుకు భారత్ లైబీరియాతో కలిసి పని చేయనుందన జైశంకర్ చెప్పారు. సమావేశాల నేపధ్యంలో జైశంకర్ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్

అరాగ్చీతో, రష్యా విదేశాంగ మంత్రి సర్జీ లావ్రోవ్ తో సమావేశమై బ్రిక్స్ కూటమి సహకారం, గల్ఫ్ సంక్షోభం సహా అనేక ద్వైపాక్షిక అంశాలపై లోతుగా చర్చలు జరిపారు.

**NSD**

**KERALA - VP**

ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణ రేపు కేరళ పర్యటన చేపట్టనున్నారు. ఉదయం 11 గంటలకు మాత అమృతానందమయి మఠంలో జరిగే వేడుకల్లో పాల్గొంటారు. సాయంత్రం నాలుగు గంటలకు బలరామపురం ఎస్యుటి అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ స్నాతకోత్సవంలో పాల్గొంటారు.

**NSD**

**SHAH VISITS KERALA, MIZORAM:**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు కేరళలో పర్యటించనున్నారు . ఈ మధ్యాహ్నం 2 గంటలకు కుందరాలో సహకార రంగంలో మహిళా సాధికారతకు సంబంధించిన పథకాలను ప్రారంభిస్తారు. అనంతరం అమృతపురిలో జరిగే అమృత కీర్తి పురస్కారాల వేడుకలకు హాజరవుతారు. అక్టోబర్ 5న మిజోరాం ఫాక్లాండ్ వెంగ్ లో జరిగే యూత్ రిక్రియేషన్ కార్యక్రమంలో షా పాల్గొంటారని ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి.

**NSD**

**BIHAR – CJI**

భారత్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈరోజు బీహార్ పట్నాలో దేశపు తొలి బాధితుల హక్కుల కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా పలు ఇతర కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విక్టిమ్ రైట్స్ సెంటర్ ద్వారా కేంద్రం న్యాయ సహాయం, కౌన్సిలింగ్ అందించి భాదితులకు బాసటగా నిలుస్తుంది. ఏడాది కాలం పాటు పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించే ఈ కార్యక్రమాన్ని తదుపరి కాలంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు విస్తరిస్తారు.

**NSD**

**PM MANMOHAN TRIBUTE**

మాజీ  ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు డాక్టర్ సింగ్ అనేక సంవత్సరాలు ప్రజాసేవలో గడిపారని అంకితభావంతో దేశాభివృద్ధికి కృషి చేశారని సామాజిక మాధ్యమ సందేశంలో పేర్కొన్నారు.

**NSD**

**US-H-1B-VISA-FEE**

హెచ్ వన్ బి వీసా పిటిషన్ లపై లక్ష డాలర్ల రుసుము వసూలు చేయాలన్న అమెరికా దేశాధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రతిపాదిత నిర్ణయాన్ని            22 రాష్ట్రాల అటార్నీ జనరల్స్ వ్యతిరేకించారు.  ఈ ప్రతిపాదన చట్టవిరుద్ధమైందని   , దీనివల్ల అమెరికాలో ఉపాధ్యాయులు వైద్యులు నర్సుల కొరత మరింత పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఉన్నతస్థాయి సాంకేతిక నిపుణులను నియమించుకునే అమెరికా కంపెనీలు   , అక్కడ పనిచేసేందుకు ఆసక్తి చూపే భారతీయ నిపుణులు  ,  **H-1B** ప్రోగ్రాంపై ఎక్కువగా ఆధారపడటం పరిపాటి. ప్రతిపాదిత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలంటూ తయారైన వినతి పత్రంపై వర్జీనియా  , కాలిఫోర్నియా మాస చూసెట్స్  ప్రభుత్వ సంస్థలకు  చెందిన అటార్నీ జనరల్ కూటమి సంతకాలు చేసింది. ప్రతిపాదిత నిర్ణయం వల్ల రాష్ట్రాలపై పడే భారాన్ని పరికరణలోకి తీసుకోలేదని ప్రత్యామ్నాయాలను చూపలేదని కాంగ్రెస్ ఆమోదం లేకుండా ఇటువంటి సుంకాన్ని విధించడం కుదరని పని అని రాష్ట్రాలు వాదిస్తున్నాయి

**NSD**

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు ఉదయం 11  గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ, విదేశీ ప్రజలతో తన ఆలోచనలను పంచుకుంటారు. నెలవారీగా ప్రసారమయ్యే ఈ కార్యక్రమంలో ఇది 138 వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ నెట్‌వర్క్ అంతటా, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్‌లో, న్యూస్ ఆన్ ఎయిర్ మొబైల్ యాప్‌లో ప్రసారం అవుతుంది. అలాగే, ఏఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పీఎంఓ,  సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖల

యూట్యూబ్ ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ప్రధానమంత్రి హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో అనువాదం ప్రసారమవుతుంది.

**NSD**

**ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ జయంతి:**

ఈరోజు గొప్ప సంఘ సంస్కర్త ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ 207వ జయంతి సందర్భంగా దేశం ఆ మహనీయుడికి నివాళులు అర్పిస్తోంది. 1820 సెప్టెంబర్ 26న పశ్చిమ బెంగాల్ మేతినిపూర్ జిల్లా బీర్సింగాలో జన్మించిన విద్యాసాగర్ తన జీవితాన్ని విద్యావ్యాప్తికి సంస్కరణలకు అంకితమిచ్చారు. వితంతు వివాహాల కోసం ఆయన చేసిన కృషి 1856 హిందూ వితంతు పునర్వివాహ చట్టానికి దారితీసింది. విద్యాసాగర్ బాల్యవివాహాలు బహుభార్యత్వాలకు కూడా వ్యతిరేకి, బాలికల విద్య కోసం అనేక పాఠశాలల స్థాపన కీలక పాత్ర పోషించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ కు జయంతి నివాళులు అర్పిస్తూ సామాజిక మార్పు కోసం ఆయన విద్యను ఆయుధంగా వినియోగించారని , వితంతు పునర్వివాహం మహిళ విద్య రంగాల్లో ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు

**NSD**

**IRAN HORMUZ**

అమెరికా తనకి వ్యతిరేకంగా విధించిన ఆంక్షల ఎత్తివేత , తమ ఓడరేవుల బహిష్కారం నిలుపుదల, కాల్పుల విరమణ తదితర చర్యలు చేపడితే హార్మోజ్ జల సంధిని తిరిగి తెరిచేందుకు, తమ అణు కార్యక్రమం గురించి చర్చించేందుకు , వారం రోజుల కార్యక్రమానికి సిద్ధమని ఇరాన్ ప్రకటించింది. లెబనాన్ పై దాడులను కూడా నిలుపుచేయాలని షరతు పెట్టింది. కాగా, మధ్యవర్తులతో ఇరాన్ ప్రతిపాదన గురించి సకారాత్మక చర్చలు జరుపుతున్నామని అమెరికా వెల్లడించింది.

NSD

**QUAD:**

ఈ ఏడాది మే 26న న్యూఢిల్లీలో జరిగిన 11వ క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి క్వాడ్ @ సీ షిప్ అబ్జర్వర్ మిషన్ ప్రారంభమవడాన్ని

భారత్ స్వాగతించింది. నాలుగు క్వాడ్ దేశాలతో కూడిన నావికుల బృందం చెన్నై రేవు నుంచి ఇండియన్ కోస్ట్ గార్డ్ నౌక షౌనక్ లో బయలుదేరారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

**JAPAN ASIAN GAMES - SAWAN BARWAL**

జపాన్ ఆసియా క్రీడల్లో మన మారథాన్  పరుగుల వీరుడు సావన్ బర్వాల్ రజత పతకాన్ని గెలుచుకుని 44 ఏళ్ల ఎదురుచూపులకు చమరగీతం పాడారు. నిర్దేశిత దూరాన్ని 2 గంటల 11 నిమిషాల 37 సెకండ్లలో పూర్తి చేసి సరికొత్త జాతీయ రికార్డును కూడా నెలకొల్పారు . రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బర్వాల్ కు సోషల్ మీడియా సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తూ... మన అథ్లెట్ చూపిన అద్వితీయ ప్రతిభ ద్వారా భారత్ నాలుగు దశాబ్దాల తర్వాత ఏషియన్ గేమ్స్ మారథాన్ పోడియంపై చోటు దక్కించుకుందన్నారు.

**NSD**

**ASIAN-GAMES----KABBADI-GOLD**

మరోవైపు, భారత మహిళా కబడ్డీ బృందం ఇరాన్ తో జరిగిన ఫైనల్ లో ప్రత్యర్థి 37-34 పాయింట్ల తేడాతో మట్టి కరిపించి స్వర్ణాన్ని కైవసం చేసుకంది. పోటీలో భారత్ అజేయంగా నిలవడం విశేషం. ఇక, పతకాల పంట కొనసాగిస్తూ మహిళల 50 మీటర్ల టీం షూటింగ్ ఈవెంట్ లో భారత్ రజత పతకాన్ని గెలుచుకుంది.

**NSD**

**వాతావరణం**

ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. దక్షిణ చత్తీస్ గడ్, దక్షిణ ఒరిస్సా ప్రాంతాల్లో నెలకొన్న అల్పపీడన వాతావరణ పరిస్థితుల వల్ల చత్తీస్ గడ్ సహా అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియవచ్చని ఐఎండీ తెలియజేసింది.

**NSD**

**SANJIO DP-I 26-09-2026**

**JAISHANKAR AI MARITIME**

External Affairs Minister Dr S Jaishankar has emphasized the need to harness the possibilities offered by AI, anticipate its consequences and mitigate its risks. The Minister made these remarks while co-chairing an event on 'AI in the Context of International Peace and Security, with an Emphasis on Maritime Security', alongside Foreign Minister of Greece George Gerapetritis.

During the event, Dr Jaishankar reaffirmed that AI and maritime security remain important priorities for India at the United Nations. He highlighted that the New Delhi Declaration emphasises democratic access to AI resources, building secure and trustworthy systems, investing in human capabilities and harnessing AI for economic growth and social good. He also highlighted that in the maritime domain, AI can enhance maritime domain awareness, search and rescue, disaster response, identification of suspicious activity and resilience of ports and critical infrastructure. The Minister added that it can also enable sophisticated reconnaissance, vulnerability mapping and cyber operations targeting vessels, communication networks and undersea infrastructure.

Dr Jaishankar underlined that increasing autonomy in maritime systems raises questions of attribution, accountability and escalation, while also compressing decision making time. The Minister pointed out that in the maritime domain, the UN Charter and international law, including the law of the sea, remain essential frameworks governing State conduct. He underlined that greater transparency, confidence building, capacity development, technical cooperation and exchange of best practices are essential to ensure that AI is developed and used consistent with these principles.

**<><>BHANU/1148**

**SJ::SUMIT MP-I 26.09.2026**

**BIHAR - CJI**

Chief Justice of India Justice Surya Kant will inaugurate the country's first Victim Rights Centre in Patna today. He will also launch several other facilities on the occasion. A report.

**[V/C - SAVITA PAREEK]**

***The first-of-its-kind Victim Rights Centre in the country is Established on the premises of the Bihar State Legal Services Authority. The centre will provide legal rights and essential***

***assistance under one roof to victims of various crimes, including invisible victims.***

***It will provide psychological support to victims, along with counselling and other facilities.The centre is being launched in Patna district as a one-year pilot project. It will subsequently be extended to all districts of the state.***

***A transgender helpline will also be launched while a fleet of multi-utility vehicle will be flagged of on the occasion.Savita Pareek, Akashvani News, Patna.***

**SAVITA PAREEK,PATNA,MAIL/0700**

**SJ::SUMIT DP-I 26.09.2026**

**JAISHANKAR - UNGA**

External Affairs Minister S Jaishankar will address the High Level Session of 81st United Nations General Assembly (UNGA) in New York today. The 81st session of the UN General Assembly is being held under the theme "Restoring trust, managing transformation: A United Nations that delivers for all." The General Assembly brings together presidents, prime ministers and senior representatives from all 193 UN member states, who will outline their priorities and positions on major international issues. According to the United Nations, the 81st session will focus on revitalising global cooperation, advancing the Sustainable Development Goals and promoting collective action for peace, dignity and equality.

**<><>SANJEEV/0837**

**SANJIO DP-I 26-09-2026**

**PM MODI- MANMOHAN SINGH**

Prime Minister Narendra Modi today paid tribute to former Prime Minister Dr Manmohan Singh on his birth anniversary. In a social media post, Mr Modi said Dr Singh spent many years in public life and served the nation with dedication.

**<><>NITIKA/1010**

**SANJIO::SUMIT DP-I 26.09.2026**

**KERALA - SHAH VP VISITS**

Union Home Minister Amit Shah will arrive in Keralam today. Mr Shah will inaugurate women empowerment initiatives in the cooperative sector at Kundara at 2:00 PM. Later, he will attend the Amrita Keerti Puraskar

ceremony at Amritapuri. Vice President C. P. Radhakrishnan will visit the state tomorrow. The Vice President will attend the celebrations at the Mata Amritanandamayi Math at 11:00 AM. In the evening at 4:00 PM, he will participate in the graduation ceremony at the SUT Academy of Medical Sciences in Balaramapuram.

**SMITHY M PALLURUTHY,THIRUVANANTHAPURAM,MAIL/0950**

**SJ::SUMIT MP-I 26.09.2026**

**SHAH MIZORAM VISIT**

Union Home Minister Amit Shah will visit Mizoram on October 5. According to a government statement, Mr Shah will arrive at Lengpui Airport and travel by helicopter to Ṭhuampui helipad. He is scheduled to attend a programme at the Youth Recreation Centre in Falkland Veng.

Aizawl Deputy Commissioner Lalhriatpuia has issued a notice restricting the parking of vehicles on the road between Lengpui and the Youth Recreation Centre, Falkland, to ensure the Union Home Minister's programme runs smoothly on October 5.

The order also prohibits activities that could disrupt traffic along the route and directs all petrol pumps on the route to remain closed during the visit. Those violating the order will face action under the law, the notice said. Shah's visit may be postponed if any unforeseen circumstances arise.

**ISAAC ZORAMSANGA, AIZAWL, MAIL/0810**

**S N DAS::AK NP-I 25.09.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 138th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**<><>SUPARNA/2230 HRS**

**SJ MP-I 26-09-2026**

**REV IMD-WEATHER**

The India Meteorological Department has issued a red colour warning for heavy to very heavy rainfall with isolated extremely heavy rainfall over Uttar Pradesh and Uttarakhand today. The IMD has said that due to the depression over south Chhattisgarh and adjoining south interior Odisha, very heavy rainfall is likely to prevail at isolated places over Chhattisgarh, East Madhya Pradesh, Uttar Pradesh and Uttarakhand. The Met Department has also predicted heavy rainfall over Haryana, Chandigarh, Bihar, Himachal Pradesh, Jharkhand, Odisha, Sub Himalayan West Bengal and Sikkim for the day. Thunderstorms accompanied with lightning and gusty winds is expected to prevail over Punjab, Madhya Pradesh, Vidarbha, Andhra Pradesh, Kerala, Mahe, Telangana, Andaman and Nicobar Islands and parts of Northeast during the next two days.Meanwhile, parts over Delhi are expected to witness light to moderate rainfall today.

**<><>NITIKA/0725HRS**

**SANJIO DP-II 26/09/26**

**ASIAN GAMES - KABBADI GOLD**

The Indian women's kabaddi team clinched gold beating Iran at the 2026 Asian Games. The Indian women went on an unbeaten run through its campaign. The dominant Indian side edged out Iran in a tense final clash at the Tokai Citizen Gymnasium in Aichi-Nagoya, winning the contest by a 37-34 margin.

The gold medal triumph was India's third of the ongoing Asiad competition, following the women's cricket team and the shooting pair of Suruchi Singh Phogat and Kamaljeet in the 10m Air Pistol mixed team event on Friday.

India's men's **kabbadi** team will also face Iran in the final later **today**, aiming to complete a golden double.

The men had won seven straight Asian Games gold medals before their streak ended in 2018, but they reclaimed the title at the 2023 Hangzhou Games.

**<<<>>>NET/PUNEET/PTI/1101**

**SANJIO DP-II 26/09/26**

**ASIAN GAMES-SHOOTING SILVER**

India won the silver medal in the women's 50-metre rifle three positions team event at the Asian Games today. The trio of Tilottama Sen, Vidarsa Vinod and Ashi Chouksey scored 1763 points, finishing behind China, which won gold with a Games-record 1773 points. Kazakhstan took bronze with 1754 points.

In the individual final, Tilottama Sen narrowly missed a podium finish, securing fourth place with 337.3 points, while Vidarsa Vinod finished fifth with 327.4. China's Jiayu Han won the gold.

**<><>PUNEET/PTI/1151**